మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

గురువారం | 25 | జూన్ | 2026 | పేజీలు : 10

# రూ.214 కోట్లతో గేటెడ్ కమ్యూనిటీ, వినోద కేంద్రం

## శంకుస్థాపన చేసిన గంటా, ప్రణవ్ గోపాల్

**మధురవాడ / భీమునిపట్నం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** పీపీపీ మోడల్ లో రూ. 214 కోట్లతో నిర్మిస్తున్న రెండు ప్రాజెక్టులకు వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ తో కలిసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎండాడ లా కాలేజీ రోడ్డులో బుధవారం శంకుస్థాపన చేశారు. రూ. 124 కోట్లతో మిథిలాపురి లే అవుట్, వేపగుంటలలో రెండు గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ లు, రూ. 90 కోట్లతో ఎండాడ లా కాలేజ్ రోడ్డులోని 2.82 ఎకరాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో "వైజాగ్ ఎక్స్ పీరియన్స్ - వర్చువల్ ఎరీనా" పేరుతో వినోద కేంద్రాన్ని నిర్మించనున్నారు. మూడేళ్ల కాలంలో ఈ రెండు ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయి. హైదరాబాద్ కు చెందిన గుప్తా ఇన్ ఫ్రా వెంచర్స్ అండ్ కన్ స్ట్రక్షన్స్ సంస్థ ఈ రెండు ప్రాజెక్టులను నిర్మించనుంది. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ వర్చువల్ ఎరీనా విశాఖకు తలమానికం కానుందన్నారు. జులై 8 వ తేదీ నుంచి భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చాక ఆనందపురం, భీమిలి, మధురవాడ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు



2వ పేజీలో

## నక్కపల్లిలో బీసీ గురుకుల పాఠశాల మంజూరు



2వ పేజీలో

**నక్కపల్లి , జూన్ 24 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లిలో మహాత్మా జ్యోతిరావుఫూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నక్కపల్లిలో ప్రత్యేక బీసీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని స్థానిక మత్స్యకారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ప్రభుత్వం పాఠశాల మంజూరు కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా

## అల్లూరి జిల్లాలో పల్స్ పోలియో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం

### 0-5 సంవత్సరాలు లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరి వేయించాలి : జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ

**అల్లూరి జిల్లా పాడేరు , జూన్ 24 ( మనం న్యూస్ ) :** జిల్లా లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైన నిర్వహణ ఏర్పాటు కొరకు సంబంధిత జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ సిబ్బందితో కలసి ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి , వెలుగు/ డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ , గిరిజన సంక్షేమ శాఖ ఉప



2వ పేజీలో

## కానిస్టేబుల్ కుమారుడి అత్యవసర చికిత్సకు గంటలో రూ.5 లక్షల రుణం మంజూరు

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపీఎస్

**విజయనగరం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** విజయనగరం జిల్లాలో కానిస్టేబులుగా ఎంపికై ప్రస్తుతం ఈగల్ విభాగంలో డిప్యుటేషన్ పై పని చేస్తున్న బి.చరణ్ కుమార్ కుమారుడికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.5 లక్షల రుణాన్ని గంట వ్యవధిలోనే జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మంజూరు




2వ పేజీలో

## గిరి పౌర్ణమి మహోత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం

**సింహాచలం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** సింహాచల క్షేత్రంలో జూలై 28, 29 తేదీల లో అత్యంత వైభవంగా నిర్వహి ంచనున్న గిరి పౌర్ణమి మహో త్సవాల ఏర్పాట్లపై నేడు దేవస్థా న కార్యనిర్వహణాధికారి శ్రీ జల్లేపల్లి వెంకటరావు అధ్యక్షతన సమన్వయ సమా వేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా గిరి



2వ పేజీలో

ప్రదక్షిణలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని

# అల్లూరి జిల్లాలో పల్స్ పోలియో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం

**ఒకటి తరువాయి** సంచాలకులు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి , అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి , జిల్లా రోగ నిరోధక టీకాల అధికారి మరియు ఇతర సంబంధిత శాఖల అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈనెల 28 న జరుగనున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం చేయాలని, జిల్లాలోని 0--5 సంవత్సరాల వయస్సు గల మొత్తం 85,676 మంది చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ప్రత్యేకంగా ఆమె తెలియజేశారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో వైద్య మరియు ఆరోగ్య శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా లోని పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో అవగాహన ర్యాలీలు నిర్వహించడం, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టడం, గ్రామాల్లో దండోరా, మైక్ ప్రచారం, ఇతర సమాచార, విద్యా, కమ్యూనికేషన్ కార్యక్రమాలు నిర్వహించడం,అర్హులైన ప్రతి చిన్నారిని పోలియో చుక్కలు వేయించే కార్యక్రమానికి తీసుకురావడానికి ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యాన్ని చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 875 పల్స్ పోలియో కేంద్రాలు( పోలియో బూతులు) ఏర్పాటు చేయబడినట్లు జాయింట్ కలెక్టర్ తెలియజేస్తూ, ప్రతి అర్హత కలిగిన చిన్నారిని పల్స్ పోలియో బూత్‌లకు తీసుకువచ్చి పల్స్ పోలియో చుక్కలు వేయించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.ఏ ఒక్క చిన్నారి కూడా కార్యక్రమానికి దూరం కాకుండా చూసుకోవాలని, జిల్లాలో 100 శాతం పల్స్ పోలియో కవరేజీ సాధించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి చిన్నారిని పోలియో వ్యాధి నుండి రక్షించేందుకు అన్ని శాఖల సమిష్టి కృషి మరియు సహకారం అత్యంత అవసరమని జాయింట్ కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ సమావేశం అనంతరం పల్స్ పోలియో సంబంధించిన ఫ్లెక్సీ పోస్టర్ను విడుదల చేశారు."ప్రతి చిన్నారి – ప్రతి బూత్ – ప్రతి చుక్క ఎంతో విలువైనది" అనే నినాదాన్ని విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమానికి మార్గదర్శక సూత్రంగా పాటించాలని ఈ సమావేశంలో ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి కృష్ణమూర్తి నాయక్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రతాప్, డాక్టర్ విశ్వేశ్వర్ నాయుడు, డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ రావు, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జాన్సీరామ్ పడాల్, డిఆర్డిఏ పిడి మురళి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుమారుడి

# అత్యవసర చికిత్సకు గంటలో రూ.5 లక్షల రుణం మంజూరు

**ఒకటి తరువాయి** చేసి, చెక్ ను కానిస్టేబుల్ చరణ్ కుమార్ కు అందజేసినట్లుగా జూన్ 24న తెలిపారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ మాట్లాడుతూ – పోలీసు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరమైన సంక్షేమ చర్యలను ఎప్పటికప్పుడు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో పోలీసు కానిస్టేబులుగా ఎంపికై, ప్రస్తుత ఈగల్ విభాగంలో డిప్యుటేషన్ పై పనిచేస్తున్న బి.చరణ్ కుమార్ ఏకైక కుమారుడు చిరంజీవి బి.లవ్యాన్ష్ (ఒకటిన్నర సం.లు) గత కొన్ని మాసాలుగా లివర్ కేన్సర్ తో ఇబ్బందులు పడుతున్నట్లు, ప్రస్తుతం చి.లవ్యాన్ష్ కు హైదరాబాద్ లో లివర్ కేన్సర్ కి సంబంధించి అత్యవసర శస్త్ర చికిత్స చేయాలని, అత్యవసరంగా నగదు అవసరం ఉందని కానిస్టేబులు చరణ్ కుమార్ తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందన్నారు. వెంటనే, ఈ విషయాన్ని ప్రత్యేకంగా తీసుకొని జిల్లా పోలీసు ఉద్యోగుల కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ నుండి ఒక గంట వ్యవధిలో కానిస్టేబులు చరణ్ కుమార్ కు రూ. 5 లక్షల రుణాన్ని మంజూరు చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ డబ్బును చి.లవ్యాన్ష్ శస్త్ర చికిత్సకు వినియోగించుకోవాలని, లవ్యాన్ష్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. కానిస్టేబుల్ చరణ్ కుమార్ దంపతుల కుమారుడు చి. లవ్యాన్ష్ కు ఏమీ కాదని, ఆరోగ్యంతో తిరిగి వస్తాడని, అధైర్య పడవద్దని జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ అతనికి మనోధైర్యాన్ని కల్పించారు.

# నక్కపల్లిలో బీసీ గురుకుల పాఠశాల మంజూరు

**ఒకటి తరువాయి** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి పాఠశాల మంజూరు చేసినందుకు వారిద్దరికీ ధన్యవాదాలు తెలియజేశారు.నక్కపల్లికి బీసీ గురుకుల పాఠశాల మంజూరు విషయంలో హోం మంత్రి అనిత ప్రత్యేకంగా కృషి చేశారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అనిత అన్నారు. గురుకుల పాఠశాల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మత్స్యకార కుటుంబాల విద్యార్థుల విద్యాభివృద్ధికి గురుకుల పాఠశాల ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం అని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. బీసీ గురుకుల పాఠశాల మంజూరు కావడంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు.. హోం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు.

# గిరి పౌర్ణమి మహోత్సవాల నిర్వహణపై సమన్వయ సమావేశం



**ఒకటి తరువాయి** కార్యనిర్వహణాధికారి అధికారులకు సూచించారు. గిరి ప్రదక్షిణ మార్గమంతా భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు, అన్నప్రసాద పంపిణీ, మొబైల్ టాయిలెట్లు, అత్యవసర సేవలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ప్రత్యేకంగా గిరి ప్రదక్షిణ మార్గంలో ఏర్పాటు చేయనున్న వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్య బృందాలు, తాగునీటి కేంద్రాలు, లైటింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ మళ్లింపులు, భక్తుల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.భక్తులు సౌకర్యవంతంగా గిరి ప్రదక్షిణ నిర్వహించుకునేలా అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, ప్రతి విభాగం తమకు కేటాయించిన పనులను సమయానుకూలంగా పూర్తి చేయాలని కార్యనిర్వహణాధికారి ఆదేశించారు.ఈ సమావేశంలో దేవస్థాన అధికారులు, ఇంజినీరింగ్, ఆరోగ్య, విద్యుత్, ట్రాఫిక్, పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొని గిరి పౌర్ణమి మహోత్సవాల విజయవంత నిర్వహణకు తమ సహకారం అందిస్తామని తెలిపారు.

# రూ.214 కోట్లతో గేటెడ్ కమ్యూనిటీ, వినోద కేంద్రం

**ఒకటి తరువాయి** తీస్తుందని చెప్పారు. గూగుల్ డేటా సెంటర్ సహా టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, సిఫీ, వంటి ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలు విశాఖకు తరలి వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్, బెంగళూరులకు ధీటుగా విశాఖ ఐటీ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీసీ, మే ఫెయిర్ వంటి వివిధ 5 స్టార్ హోటళ్లు విశాఖలో ఏర్పాటు కానున్నాయని, వేలాది మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. దేశానికొచ్చే పెట్టుబడుల్లో మూడొంతుల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ కు వస్తుండగా, అందులో మూడో వంతు విశాఖకు వస్తున్నాయన్నారు. విశాఖకు వచ్చే పెట్టుబడుల్లో అత్యధిక శాతం భీమిలికే వస్తున్నాయని పేర్కొన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. అదనపు కమిషనర్ దాట్ల కీర్తి, కార్యదర్శి మురళీకృష్ణ, ఓ.ఎస్.డి. కృష్ణ నాయక్, చీఫ్ ఇంజనీర్ వినయ్ కుమార్, సీయూపీ దివ్యలత తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి ఫుట్ ఓవర్ బ్రిడ్జి : గంటా

**మధురవాడ / భీమునిపట్నం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** చంద్రంపాలెం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకువస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. బ్రిడ్జి పనుల పురోగతిని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అధికారులు పనుల ప్రగతిని వివరించారు. రూ.3.29 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి వల్ల చంద్రంపాలెం హైస్కూల్ కు వెళ్లే విద్యార్థులతో పాటు జాతీయ రహదారి మధ్య రాకపోకలు సాగించే వేలాది మందికి ప్రజలకు సౌకర్యం చేకూరుతుందని గంటా పేర్కొన్నారు.



కార్యక్రమంలో మధురవాడ జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పుడు, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు, నాగోతి సూర్యప్రకాష్, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి గోపీ, బోయి రమాదేవి, పోతిన ప్రసాద్, తమ్మిన సూరిబాబు, ఎస్.ఎం.సి. చైర్మన్ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యంగా సమస్యలను ఎదుర్కొంటూ, ఉన్నతమైన ఆశయంతో ముందుకు సాగాలి

### సామాజిక కార్యకర్త మంగ

**అనకాపల్లి /చీడికాడ , జూన్ 24 ( మనం న్యూస్ ) :** జిల్లా బాల సంరక్షణ విభాగము ఆధ్వర్యంలో బుధవారం వి.మాడుగుల ప్రాజెక్ట్, చీడికాడ మండలం, జి కొత్తపల్లి గ్రామంలో “జీవితం అమూల్యమైనది ఆశయంతో ముందుకు సాగాలి” అను కార్యక్రమంలో భాగంగా మహిళలు మరియు పిల్లలు ఆత్మహత్యల నివారణ పై ప్రభుత్వం చేపట్టిన నెల రోజులు అవగాహన కార్యక్రమంలో భాగంగా జి .కొత్తపల్లి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలు, కేజీబీవీ కళాశాల విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పి.మంగ మాట్లాడుతూ విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యము ఎంతో ముఖ్యమని, చదువు ఒత్తిడి, కుటుంబ సమస్యలు, నిరాశ, ఆందోళన వంటి కారణాలు మానసిక సమస్యలకు దారి తీయవచ్చని వివరించారు. ఆత్మహత్య అనేది ఎప్పటికీ సమస్యలు పరిష్కారం కాదని జీవితంలో ఎదురయ్యే సవాలుకు ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని తెలపడం జరిగింది. ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు స్నేహితులకు లేదా సంబంధిత అధికారులతో మాట్లాడాలని, మనసులోనే బాధను దాచుకోకూడదని తెలిపారు, అలాగే బాలల హక్కులు, బాలల రక్షణ, సంబంధించిన చట్టాలు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098,181,14416,100, ఫోక్సో యాక్ట్, రైట్ టు ఎడ్యుకేషన్, పిల్లలందరినీ సక్రమ మార్గం వైపు తీసుకెళ్లడమే దీని ముఖ్య ఉద్దేశము మరియు ప్రతి బాల బాలికలు రక్తహీనత గురికాకుండా ఆరోగ్య సమస్యలను ఎలా మెరుగుపడాలని, ఎలాంటి ఆహారం తీసుకుంటే మంచిదని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కేజీబీవీ మున్సిపల్ భారతి, మహిళా పోలీస్ ఎన్. సంతోష్, అంగన్వాడి టీచర్ ఎం లక్ష్మీ విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీహెచ్ఈ సస్టైనబిలిటీ ఇంపాక్ట్ రేటింగ్స్ 2026లో అమృత విశ్వవిద్యాలయం కి 37వ ర్యాంకు

**విశాఖపట్నం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ ) సస్టైనబిలిటీ ఇంపాక్ట్ రేటింగ్స్ 2026లో పరిశ్రమ, ఆవిష్కరణ మరియు మౌలిక సదుపాయాల రంగంలో అమృత విశ్వ విద్యాలయం భారతదేశంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించింది. పటిష్టమైన మౌలిక సదుపాయాల నిర్మాణం, సమ్మిళిత మరియు సుస్థిర పారిశ్రామికీకరణను ప్రోత్సహించడం, మరియు ఆవిష్కరణలను పెంపొందించడంపై దృష్టి సారించే ఐక్యరాజ్యసమితి యొక్క 9వ సుస్థిర అభివృద్ధి లక్ష్యం (ఎస్డీజీ)కు విశ్వవిద్యాలయం చేసిన కృషి ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. గతంలో టీ హెచ్ ఈ ఇంపాక్ట్ ర్యాంకింగ్స్‌గా పిలువబడిన ఈ ప్రతిష్ఠాత్మక మదింపు, ఐక్యరాజ్యసమితి యొక్క 17 ఎస్ డీ జీ లను సాకారం చేసే దిశగా విశ్వవిద్యాలయాలు ఎలా పనిచేస్తున్నాయో మూల్యాంకనం చేసే ప్రపంచంలోని ఏకైక గ్లోబల్ పెర్ఫార్మెన్స్ టేబుల్. ప్రపంచవ్యాప్తంగా 37వ స్థానంలో నిలిచిన అమృత, 115కు పైగా దేశాలు మరియు ప్రాంతాలకు చెందిన 1,500కు పైగా విద్యాసంస్థల సరసన నిలిచింది. ఇండోనేషియాలోని జకార్తాలో జరుగుతున్న గ్లోబల్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కాంగ్రెస్ 2026లో ఈ ఫలితాలను ఈరోజు వెల్లడించారు. అమృతకు లభించిన అదనపు ర్యాంకులలో ఈ ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా, ఐదు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, పేదరిక నిర్మూలన స్వచ్ఛమైన నీరు పారిశుధ్యం , మరియు సరసమైన స్వచ్ఛమైన ఇంధనం లలో ఇది టాప్ 25లో స్థానం సంపాదించింది. వాతావరణ పరిరక్షణ లో తన సహకారంతో పాటు, పరిశ్రమ, ఆవిష్కరణ



మరియు మౌలిక సదుపాయాల రేటింగ్‌తో మరో రెండు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన ప్రపంచవ్యాప్తంగా టాప్ 50లో కూడా అమృత నిలిచింది. అంతేకాకుండా, ఈ విశ్వవిద్యాలయం మంచి ఆరోగ్యం మరియు శ్రేయస్సు లో టాప్ 100 స్థానాన్ని సాధించింది. మరో మైలురాయిగా, పేదరిక నిర్మూలన, ఆకలి రహితం, మరియు సరసమైన స్వచ్ఛమైన ఇంధనం విభాగాలలో కూడా తొలిసారిగా చోటు దక్కించుకుంది. నిధులు, ప్రచురణలు, మరియు మేధో సామర్థ్యం ద్వారా విశ్వవిద్యాలయాలు మరియు పరిశోధకులను అంచనా వేయడానికే పరిమితం కాకుండా, అంతకు మించి కృషి చేస్తున్నందుకు ‘ది సస్టైనబిలిటీ ఇంపాక్ట్ రేటింగ్స్’ సంస్థకు ఛాన్సలర్ అమ్మ, శ్రీ మాతా అమృతానందమయి దేవి కృతజ్ఞతలు తెలిపారు. అమృత పట్ల ఆమెకున్న దృక్పథం కరుణతో కూడిన పరిశోధన ఈ దృక్పథం గ్రామీణ భారతదేశం అంతటా నిర్దిష్టమైన మానవతా కార్యక్రమాలకు దారితీసిందని అన్నారు.

## చీడికాడ ఎంఈఓ వన్ గా ఎస్.సుకుమార్

**అనకాపల్లి / చీడికాడ , జూన్ 24 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండల విద్యాశాఖ అధికారి వన్ గా ఎస్. సుకుమార్ బాధ్యతలు చేపట్టారు. చీడికాడ మండల విద్యాశాఖ అధికారిక గా విధులు నిర్వహించిన బొంజు బాబు సస్పెన్షన్కు గురికావడంతో ఆ స్థానం ఖాళీగా ఉండేది. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పాఠశాలల పర్యవేక్షణకు ఇబ్బంది కలుగుతుందని భావించిన ఉన్నతాధికారులు సుకుమార్ ను ఎంఈఓ 1 గా నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చీడికాడ ఏపీటీఎఫ్ యూనిట్ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.



ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన

**తగరపువలస , జూన్ 24 ( మనం న్యూస్ ) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .పి. శ్రీవాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, అవగాహన పెంపొందించడం మరియు సమాజంలో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎన్.గౌరీ, ఎస్.ఐ, పోలీస్ స్టేషన్, భీముని పట్నం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశాభివృద్ధికి కూడా తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తాయని విద్యార్థి దశలో మంచి అలవాట్లు ఉన్నత లక్ష్యాలు, క్రమశిక్షణ మరియు ఆత్మవిశ్వాసం విజయానికి పునాది అని సూచించారు. ఈ కార్యక్రమంలో సుశీల, శక్తి టీమ్ పోలీస్ విశాఖపట్నం, శ్రీను, అప్పలరాజు మరియు సుభాషిని తదితరులు పాల్గొని మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చివరగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఈగల్



క్లబ్ ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.పి. శ్రీవాణి వెల్లడించారు.

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా..!?

- అనుమతులు లేకుండా తరలింపు.!
- అడిగితే బెదిరింపు!?
- తహసిల్దార్ అనుమతులు ఇచ్చారంటూ దర్జాగా తరలింపు.!?



**అనకాపల్లి / చీడికాడ , జూన్ 24 ( మనం న్యూస్ ):** మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోయి మరి మట్టిని తరలిస్తుంది. గ్రామస్తులు అడిగితే వారికి బెదిరింపులకు గురి చేయడమే కాకుండా తహసిల్దార్ అనుమతులు ఇచ్చారంటూ గ్రామాల్లో దర్జాగా తరలిస్తున్నారు. వీధి రోడ్ల గుండా ట్రాక్టర్లను అతివేగంగా నడుపుతుండడంతో చిన్నపిల్లలు వృద్ధులు ఉన్నవారు భయాందోళనకు గురవుతున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కొండవీటి గ్రామంలో బుధవారం జరిగిన సంఘటనకు సంబంధించిన వివరా లు గ్రామస్తులు వివరించారు. తమ గ్రామంలో జెసిబి పెట్టి ట్రాక్టర్లు అధిక సంఖ్యలో తీసుకువచ్చి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని తరలించి విక్రయిస్తున్నారని. వారిని అడిగితే నీ దిక్కున చోట చెప్పుకో మాకు తహసిల్దార్ అనుమతులు ఇచ్చారంటూ బెదిరింపులకు పాల్పడడమే కాకుండా ఎవరొస్తే వారిని ట్రాక్టర్లతో గుద్దించేస్తాము అన్న ధోరణిలో వ్యవహరిస్తూ అతివేగంగా ట్రాక్టర్ల పై మట్టిని తరలించిన విషయమై గ్రామస్తులు తహసిల్దార్ కు ఫోను ద్వారా సమాచారం అందిస్తే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయండి చర్యలు తీసుకుంటానని చెప్పడం గమనార్హం గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక రైతు తన పొలంలో మట్టి వేరే పొలంలోకి తరలించాలన్న అనుమతులు తీసుకోవాలి. అటువంటిది ఎటువంటి అనుమతులు లేకుండా జెసిబి లు పెట్టి మట్టిని ఇళ్ల నిర్మాణానికి తరలించి విక్రయించి జేబులో నింపుకుంటున్న సంఘటన మండలంలో జోరుగా జరుగుతుంది. వాస్తవంగా మట్టిని తరలించాలంటే భూమి గల వ్యక్తి రెవెన్యూ వారికి దరఖాస్తు చేస్తే విఆర్ఓ ఆర్ ఐ సర్వేర్ వచ్చి స్థలాన్ని పరిశీలించి నివేదిక తహసిల్దార్ కు అందించిన అనంతరం. తహసిల్దార్ ఆ నివేదికను గనులు భూగర్భ జలాల శాఖకు నివేదించిన అనంతరం. ఘనలో భూగర్భ జలాల శాఖ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన జరిపి ఎంత మేరా మట్టి తీస్తారు ఎన్ని క్యూబిక్ మీటర్లు మట్టి బయటకు పోతుంది గమనించి అంచనా వేసి ప్రభుత్వం నిర్దేశించిన చలానను కట్టించిన అనంతరం అనుమతులు ఇస్తారు. ఇది ప్రభుత్వ నిబంధన. కానీ మండలంలో ఈ నిబంధనలు అమలు చేయాలంటే గడువుతో కూడిన పని కావడంతో కాకుండా అధికంగా ఖర్చు అవుతుందని భావించిన జెసిబి ఆపరేటర్లు ఎటువంటి గుర్తు చప్పుడు కాకుండా మట్టిని తరలించి విక్రయించి జేబులో నింపుకుంటున్నారు. అయినా సంబంధిత రెవెన్యూ యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే కొండవీడి లో జరిగిన సంఘటనపై గ్రామస్తులు విలేకరులకు ఫోను చేయగా. మనం దినపత్రిక విలేఖరి ఆర్ఐకి సమాచారం అందించిన అనంతరం ఆర్ఐ విఆర్ఓ ను పంపుతున్నాను అని చెప్పడం. వీఆర్వో సంఘటన స్థలానికి వెళ్లి అనుమతులు ఉన్నాయి అని వెనక్కు వెళ్లిపోవడం చూస్తుంటే మట్టి తరలింపు వెనుక ఆంతర్యం అంతుచిక్కడం లేదు. అయితే ఇదే విషయమై తహసిల్దార్ వద్ద ప్రస్తావించగా వీఆర్వోను పంపించాను పరిశీలించాను. ఎవరికి అనుమతులు ఇవ్వలేదు విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

## హాజరత్ ఇషాక్ మదని ఔలియా కు చాదర్ సమర్పణ



**విశాఖపట్నం , జూన్ 24 ( మనం న్యూస్ ):** విశాఖపట్నం కోటవీధి హాజరత్ ఇషాక్ మదని ఔలియా దర్గా 769 వ ఉర్సు ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభం మయ్యాయి. రెండో రోజు ఉర్సు కార్యక్రమం లో భాగంగా బుధవారం రాత్రి దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం డి నజీర్ ,టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి సీతం రాజు సుధాకర్, హాజరత్ ఇషాక్ మదని ఔలియా వారి మజార్ ను బుధవారం రాత్రి దర్శించు కున్నారు. ఈ మేరకు హాజరత్ ఇషాక్ మదని ఔలియా దర్గాలో ఔలియా వారి మజార్ కు గంధం పూసి సాంప్రదాయం ప్రకారం ఔలియా సమాధి పై చాదర్ (పవిత్ర వస్త్రం) , గులాబీ పువ్వులు సమర్పించారు. అనంతరం ప్రపంచ శాంతి కై ప్రార్థనలు చేశారు. దర్గా కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, సీతం రాజు సుధాకర్, ఎం డి నజీర్ ను శాలువా వేసి సత్కరిం చారు. ఈ కార్యక్రమం లో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ అహమ్మద్,మాజీ కార్పొరేటర్ షాదీక్, టీడీపీ నాయకులు షేక్ కాలేషా, టీడీపీ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్,స్టేట్ మైనారిటీ సెక్రటరీ అబ్దుల్ అనీఫ్,టీడీపీ మైనారిటీ లీడర్ మహమ్మద్ గౌస్,షేక్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కోటి నామ లిఖిత యజ్ఞ పుస్తక ఆవిష్కరణ



**నర్సీపట్నం , జూన్ 24 ( మనం న్యూస్ ):** ఆయుష్మాన్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి కోటి నామ లిఖిత యజ్ఞ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం బుదవారం ఘనంగా జరిగింది. ప్రముఖ వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్య సంఘ నాయకులు జాలుమూరి బంగారాజు, వెలగా నారాయణరావు, దేవత కామేశ్వరరావు, జాలుమూరి జోగారావు, దంగేటి వెంకటేశ్వరరావు, సుతాపల్లి శ్రావణ్, ఆయుష్మాన్ క్లబ్ వ్యవస్థాపకులు కుసుమంచి వెంకటకృష్ణ పుస్తకాలు, బ్యానర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, ఆయుష్మాన్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జయరాంను అభినందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు



**నిమ్మాడ , జూన్ 24 ( మనం న్యూస్ ):** కోటబొమ్మాళి మండలం అక్కయ్యవలస గ్రామానికి చెందిన డా. ఐ. జయరాం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు నుండి పీహెచ్.డి. పట్టా పొందిన సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రస్తుతం కోటబొమ్మాళి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర ఉపన్యాసకుడిగా విధులు నిర్వహిస్తున్న డా. జయరాం ఉన్నత విద్యలో డాక్టరేట్ పట్టా సాధించడం జిల్లాకు, ముఖ్యంగా కోటబొమ్మాళి మండలానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పరిశోధనా రంగంలోనూ ప్రతిభ కనబరచి పీహెచ్.డి. పట్టా సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో డా. జయరాంను మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. విద్యారంగంలో మరిన్ని విజయాలు సాధిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని డా. జయరాం నిరూపించారని మంత్రి అన్నారు. ఆయన భవిష్యత్తులో విద్యా, పరిశోధనా రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## గీతం విద్యార్థికి గాంధీ ఫెలోషిప్



**భీమునిపట్నం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** న్యూఢిల్లీకి చెందిన పిరమల్ ఫౌండేషన్ యువతలో నాయకత్వ లక్షణాలను, సామాజిక బాధ్యతను పెంచడానికి ఏటా ప్రకటించే ప్రతిష్టాత్మక గాంధీ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌నకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విద్యార్థిని ఆర్.నివేదిక ఎంపికయ్యారు. గీతంలో ఎమ్.ఏ ఎకనామిక్స్ అభ్యసిస్తున్న నివేదిక ఈ ప్రతిష్టాత్మక ఫెలోషిప్‌నకు నివేదిత ఎంపికకా వడం సామాజిక మార్పు, సమాజ భాగస్వా మ్యం, బాధ్యతాయుతమైన నాయకత్వం పట్ల ఆమెకున్న అంకితబావాన్ని ప్రతిభిం బిస్తోందని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ డైరక్టర్ డాక్టర్ సుష్మారాజ్ పేర్కొన్నారు. గాంధీ ఫెలోషిప్ అనేది 23 నెలల పాటు సాగే ఒక పరివర్త నాత్మక నాయకత్వ ప్రయాణమని, ఇది యువ నాయకులను క్షేత్రస్థాయిలో పనిచేసేలా శక్తివంతం చేయడానికి, భారతదేశం అంతటా ప్రభుత్వ వ్యవస్థలను బోలపేతం చేయడానికి దోహదప డుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నివేదితను అభినందించడమే గాక, ఆమె ఈ ఫెలోషిప్ ద్వారా అర్ధవంతమైన సేవలు అందిస్తూ, కరుణామయమైన, సమర్ధవంతమైన నాయుకురా లిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## జూన్ 28న జాతీయ పల్స్ పోలియో టీకా కార్యక్రమం

**అనకాపల్లి / చీడికాడ , జూన్ 24 ( మనం న్యూస్ ) :** "ప్రతి చిన్నారికి రెండు చుక్కలు – పోలియోకు శాశ్వతంగా చెక్!" పెట్టాలని భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల జూన్ 28, (ఆదివారం) నిర్వహిస్తున్నారు. 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి. ఇప్పటికే అన్ని టీకాలు తీసుకున్న పిల్లలకు కూడా ఈ అదనపు రెండు చుక్కలు తప్ప నిసరి. తేదీ: 28 జూన్ 2026, ఆది వారం. సమయం: ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 వరకు కార్యక్రమం నిర్వహి స్తారు. పోలియో చుక్కలు అందుబాటులో ఉన్న ప్రదేశాలు: ప్రభుత్వ ఆసుపత్రులు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు .అంగన్‌వాడీ కేంద్రాలు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు. ప్రత్యేక మొబైల్ పోలియో బూత్‌లు. బూత్ డే అనంతరం ఇంటింటికీ వెళ్లి మిగిలిన పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయబ డతాయి. కావున ప్రతిఒక్కరూ పల్స్ పోలియో చుక్క లను చిన్నారులకు వేయించి చిన్నారుల భవిష్యత్తును ఆరోగ్యాన్ని కాపాడాలని వైద్య సిబ్బంది కోరుతున్నారు.

# నడింపల్లి కళాశాలలో వినూత్న శిక్షణ కార్యక్రమం

**ఆనందపురం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలంటే అధ్యాపకులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం అవసరమనే లక్ష్యంతో ఆనందపురం మండలం సొంట్యం వద్దగల ఎన్‌ఎస్‌ఆర్ఐటీ కళాశాల అధ్యాపకుల కోసం ప్రత్యేక ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ)ను నిర్వహిస్తోంది. కళాశాల అంతర్గత నాణ్యత హామీ విభాగం (ఐక్యూఏసీ) ఆధ్వర్యంలో, ప్రముఖ విద్యావేత్త డా. ఆర్. వేణుగోపాల్ సమన్వయంతో, దేశవ్యాప్తంగా పేరుపొందిన మావెన్ ట్రైనింగ్ కన్సల్టెంట్స్ సహకారంతో ఈ కార్యక్రమం జూన్ 22 నుంచి 27 వరకు కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంపొందించడం, విమర్శనాత్మక ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించడం, సమస్య పరిష్కార సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ప్రతి విభాగానికి ప్రత్యేకంగా రెండు రోజుల శిక్షణా షెడ్యూల్‌ను రూపొందించి అధ్యాపకులందరికీ సమగ్ర శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకత్వ నిపుణుడు, బిహేవియరల్ స్పెషలిస్ట్, ఎగ్జిక్యూటివ్ కోచ్ శంకర్ ప్రధాన శిక్షకుడిగా వ్యవహరిస్తున్నారు. భౌతిక శాస్త్రంలో పట్టభద్రుడైన ఆయన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ పూర్తి చేసి, ఎన్‌ఎల్‌పీ ప్రాక్టీషనర్, ట్రాన్సాక్షనల్ అనాలిసిస్ ట్రైనర్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మరో ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ అనుగ్రహ వేణుగోపాల్ కూడా అధ్యాపకులకు శిక్షణ అందిస్తున్నారు. తయారీ, ఇంజినీరింగ్, కార్పొరేట్ రంగాలకు చెందిన 40కి పైగా సంస్థల్లో పది వేల మందికి పైగా నిపుణులకు ఆమె శిక్షణ ఇచ్చారు. ఫస్ట్ లెవెల్ మేనేజర్లు, సూపర్‌వైజర్లు, టీమ్ లీడర్లలో నాయకత్వ లక్షణాలు, సమర్థవంతమైన




కమ్యూనికేషన్, భావోద్వేగ మేధస్సు, విభేదాల పరిష్కారం, జట్టు నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నారు ప్రభుత్వ రంగంలోని ఎంఈపీజెడ్ ప్రత్యేక ఆర్థిక మండలి అధికారులకు కూడా ఆమె శిక్షణ అందించారు. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థుల మానసిక స్థితిని అర్థం చేసుకోవడం, సురక్షితమైన మరియు చురుకైన తరగతి గది వాతావరణాన్ని సృష్టించడం, లోతైన అభ్యాసాన్ని ప్రోత్సహించడం, సమర్థవంతమైన ప్రశ్నల ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించడం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై అధ్యాపకులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఇంటరాక్టివ్ చర్చలు, కేస్ స్టడీలు, రోల్ ప్లేలు, అనుభవాత్మక కార్యకలాపాలు, రిఫ్లెక్షన్ వ్యాయామాలు, తరగతి గది అనువర్తన సాధనాల ద్వారా శిక్షణ అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. దీనివల్ల అధ్యాపకులు తమ బోధనా విధానాలను మరింత సృజనాత్మకంగా, విద్యార్థి–కేంద్రితంగా, ఫలితాల ఆధారంగా రూపకల్పన చేసుకునే అవకాశాన్ని పొందుతున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శిక్షణలో పొందిన అనుభవాలను తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని అధ్యాపకులు తెలిపారు.

# విద్యార్థులకు ఘన స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

## శ్రద్ధగా చదువుకోండి.. భవిష్యత్తు తీర్చిదిద్దుకోండి..ఏకలవ్య ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ యాదవ్

**ముంచంగిపుట్టు , జూన్ 24 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఈ విద్య సంవత్సరంలో ఆరవ తరగతి జాయినింగ్ అయిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏకలవ్య ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాలలో స్వాగత కార్యక్రమం ఏర్పాటు చేశామని, ఆహ్లాదకర వాతావరణంలో విద్య బోధన ఉంటుందని ప్రిన్సిపాల్ అన్నారు. మిగతా పాఠశాలలకు భిన్నంగా ఏకలవ్యలో ఇంగ్లీష్ మీడియంలో




బోధన జరుగుతుందని, ముఖ్యంగా గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలు పాఠశాలలో కల్పించ బడిందన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల యొక్క నియమ నిబంధనలు సూచిస్తూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఏ యొక్క విద్యార్థి కూడా మధ్యంతరంగా చదువును మానేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జోలపుట్టు మాజీ పంచాయితీ సర్పంచ్ నీలకంఠం, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రామదాసు, మాజీ వార్డ్ నెంబర్ శుక్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు లో 25న దివ్యాంగులకు వైద్యశిబిరం

- అర్హులైన వారికి సహాయక పరికరాల పంపిణీ
- అడిషనల్ డి అండ్ హెచ్ఓటి ప్రతాప్

**ముంచంగిపుట్టు , జూన్ 24 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, ఎబిలిటీ పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని పాడేరు అడిషనల్ డి అండ్ హెచ్ఓ టి ప్రతాప్ తెలిపారు. ఈ శిబిరాలలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి వీల్ చైర్లు, వాకింగ్ స్టిక్స్, మొబిలిటీ ఎయిడ్స్ ఇతర సహాయక పరికరాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ముంచంగిపుట్టు పెదబయలు రూడకోట కిలగడ లబ్బూరు ఆరోగ్య కేంద్ర పరిధిలో గల అర్హులైన దివ్యాంగులు ఈనెల 25వ తేదీన మంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగే వైద్య శిబిరానికి అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఆయ ఆరోగ్య కేంద్ర పరిధిలోగల దివ్యాంగులు ఉదయం 10గంటలలోపు శిబిరానికి హాజరుకావాలని ఏడిఎం అండ్ హెచ్ ఓ టి ప్రతాప్ కోరారు. దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన సహాయక పరికరాలను పొందాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేస్తోంది. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు వైద్యాధికారులు లబ్ధిదారులను శిబిరాలకు తరలించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

## 4,800 లీటర్ల జీవామృతాన్ని తయారు



**గొలుగొండ , జూన్ 24 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలంలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో ఉన్న 4,875 మొక్కల పెంపకానికి రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘన, ద్రవ జీవామృతాన్ని పిచికారీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ మాస్టర్ ట్రైనర్ వరలక్ష్మి మాట్లాడుతూ హాస్టల్ ప్రాంగణంలో సుమారు 4,800 లీటర్ల జీవామృతాన్ని తయారు చేస్తున్నామని తెలిపారు. జీవామృతం వినియోగం ద్వారా మొక్కలు దృఢంగా, ఆరోగ్యంగా పెరిగి మంచి ఫలితాలు ఇస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి ఆధారిత సేంద్రియ ఎరువులతో మొక్కలను పెంచడం అభినందనీయ మన్నారు. పాఠశాల అభివృద్ధి, పచ్చదనం పెంపుదలకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకట్రావు, మండల ఇన్‌చార్జి కృష్ణ, బీఆర్సీ ఓనర్ శివగణేష్, ఐసీఆర్పీలు భవాని, శాంతికుమారి, బుచ్చమ్మ, సరస్వతి, లక్ష్మి, సునీత, కృష్ణవేణి, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమం విజయవంతం చేయాలి

### విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్



**విశాఖపట్నం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతినెల నాలుగవ బుధవారం పార్లమెంట్ కమిటీ సమావేశం నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతమ్మరాజు సుధాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర ఓటర్ సర్వే ప్రతి నియోజకవర్గంలో ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు అందరూ పాల్గొనాలని తీర్మానించారు. జిల్లా అధ్యక్షుడు పట్టాభిరామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్ కార్యక్రమంలో పాల్గొనాలని ఏ ఒక్క ఓటు అనవసరంగా పోకూడదని కోరారు అదేవిధంగా ఎన్డీఏ కూటమి 2 ఏళ్ల పాలనలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని కోరారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ 2002 వాటర్ జాబితా ప్రకారం నేడు సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇంటింటికి బిఎల్ఓ తో పాటు పార్టీ నుంచి బిఎల్ఎ కూడా వస్తున్నారని వాళ్ళకి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, విశాఖ దక్షిణ అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతమరాజు సుధాకర్, బైరెడ్డి పోతన రెడ్డి, ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, పొలిమేర సీతారాం, బమ్మిడి ఉమా, బొట్ట వెంకటరమణ, కోట నరేష్, అబ్దుల్ అనీఫ్, అల్తే హేమలత, గరికిన ఎల్లయ్య, అధికార ప్రతినిధులు విల్లూరు భాస్కరరావు, చెట్టుపల్లి గోపి, బుస రాంబాబు, పిడుగు మంగలక్ష్మి, తోట శ్రీదేవి, గుని శెట్టి నాగేశ్వరరావు, కార్యనిర్వహ కార్యదర్శి నక్క చిన్న రాము, గనగల్ల సత్య, దాసరి శివ శంకర్, కని శెట్టి సత్యమ్మ, చుక్క జోగారావు, ఉసిరికాయల డిల్లీశ్వరి, తాడి వేణు కుమారి, బోర అప్పల సూరిబాబు, ఏడుకొండలు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల బారిన పడవద్దు..!!

### యువత కు పోలీసులు దిశా నిర్దేశం



**ఆనందపురం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలవాలంటే మాదకద్రవ్యాల వంటి సామాజిక దురాచారాలకు దూరంగా ఉండాలని ఆనందపురం పోలీసులు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న “నషా ముక్త్ భారత్” కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆనందపురం మండల పరిధిలోని నారాయణ రక్షణ శిక్షణా కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. క్షణిక ఆనందం కోసం అలవాటు చేసుకునే మాదక ద్రవ్యాలు చివరికి జీవితాలను నాశనం చేసే స్థితికి తీసుకెళ్తాయని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మానసిక ఇబ్బందులు, చట్టపరమైన పరిణామాలు, విద్యాభ్యాసం మరియు ఉపాధి అవకాశాలపై పడే ప్రతికూల ప్రభావాల గురించి విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ప్రలోభాలకు లోనుకాకుండా లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. అలాగే మహిళలు, బాలికల పట్ల వేధింపులను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వ్యక్తిగత భద్రత, సామాజిక బాధ్యత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, చట్టాల పట్ల అవగాహన వంటి అంశాలపై కూడా విద్యార్థులకు సూచనలు అందించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థి దశలో మంచి అలవాట్లు, క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం, నైతిక విలువలు అలవరచుకోవడం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అధికారులు పేర్కొన్నారు. సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతామని వారు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## దివ్యాంగుల అంచనా శిబిరాలు.. సహాయక పరికరాల పంపిణీ

**పాడేరు , జూన్ 24 ( మనం న్యూస్ ):** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఌ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, ఎబిలిటీ పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగుల కోసం ప్రత్యేక అంచనా శిబిరాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ శిబిరాలలో అర్హులైన దివ్యాం గులను గుర్తించి వారికి వీల్ చైర్లు, వాకింగ్ స్టిక్స్, మొబిలిటీ ఎయిడ్స్ మరియు ఇతర సహాయక పరికరాలు అందజేయబ డతాయి. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు తమకు కేటాయించిన తేదీన సంబంధిత శిబిరానికి అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కోరుతోంది. లబ్ధిదారులు ఉదయం 10.00 గంటలలోపు శిబిరానికి చేరుకోవాలి. 24-06-2026 -- ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, పాడేరు. మినుములూరు, హుకుంపేట, ఉప్ప, ఏడులపాలెం, జి.మాడుగుల, గెమ్మెలి పీహెచ్‌సీల పరిధి దివ్యాంగులు. 25-06-2026 సీహెచ్‌సీ ముంచంగిపుట్టు. పెదబయలు, గోమంగి, రూడకోట, కిలగాడ, లబ్బూరు పీహెచ్‌సీల పరిధి దివ్యాంగులు. 27-06-2026 ఏరియా ఆసుపత్రి, అరకు. దుంబ్రిగూడ, కిల్లోగూడ, గన్నెల, మాడగడ, సుంకరమెట్ట పీహెచ్‌సీల పరిధి దివ్యాంగులు. 29-06-2026 - పీహెచ్‌సీ అనంతగిరి. అనంతగిరి, లుంగపర్తి, భీమవరం, పినకోట పీహెచ్‌సీల పరిధి దివ్యాంగు లు. 01-07-2026 - ఏరియా ఆసుపత్రి, చింతపల్లి. తాజంగి, లంబసింగి, లోతుగెడ్డ, ఆర్.వి.నగర్, జి.కె.వీధి, జెర్రిల, కోరుకొండ, పెదవలస, సీలేరు, సప్పర్ల, దారకొండ పీహెచ్‌సీల పరిధి దివ్యాంగులు. 03-07-2026 పీహెచ్‌సీ ఆర్.జె.పాలెం. కాంతారం, డౌనూరు, యు.చీడిపాలెం, ఆర్.జె. పాలెం పీహెచ్‌సీల పరిధి దివ్యాంగు లు. దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని అవసరమైన సహాయక పరికరాలను పొందాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేస్తోంది. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు వైద్యాధికారులు లబ్ధిదారులను శిబిరాలకు తరలించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

# ఓ ఆదివాసి మేలుకో..

- చట్టం కోసం తెలుసుకో.
- సమస్యపై పోరాటానికి సిద్ధం కా
- పొంచి ఉంది పెనుముప్పు
- ఐక్యతతో ఎదుర్కొందాం



**అల్లూరి జిల్లా పాడేరు , జూన్ 24 ( మనం న్యూస్ ):** ఓ ఆదివాసి మేలుకో.. పొంచి ఉంది పెనుముప్పు... చట్టం కోసం తెలుసుకో.. . చేయి చేయి కలుపుదాం సమస్యను ఎదుర్కొందాం. అంటూ ఆదివాసి సంఘాలు మూకుమ్మడిగా పిలుపునిస్తున్నాయి.. గిరిజన (ఏజెన్సీ) ప్రాంతాల్లో గిరిజనుల భూములు గిరిజనేతరుల (మైదాన ప్రాంత ప్రజల) పరమవకుండా రక్షించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన అత్యంత శక్తివంతమైన చట్టమే "ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ యాక్ట్ 1/70" దీనిని సాధారణంగా 1/70 చట్టం అని పిలుస్తారు. 1959 నాటి భూ బదలాయింపు నిబంధనల చట్టానికి 1970లో చేసిన కీలక సవరణల వల్ల దీనికి ఈ పేరు వచ్చింది.?ఈ చట్టం యొక్క ముఖ్యమైన నియమ నిబంధనలు క్రింది విధంగా ఉన్నాయి: భూ బదలాయింపులపై సంపూర్ణ నిషేధం (సెక్షన్ 3) ?గిరిజనుల నుండి గిరిజనేతరులకు: ఏజెన్సీ ప్రాంతంలో ఒక గిరిజనుడికి చెందిన భూమిని గిరిజనేతరులు కొనడం, అద్దెకు లేదా లీజుకు తీసుకోవడం చట్టవిరుద్ధం. గిరిజనేతరుల నుండి గిరిజనేతరులకు: ఈ చట్టంలోని అత్యంత కీలకమైన నిబంధన ఇది. గిరిజన ప్రాంతంలో స్థిరపడిన ఒక గిరిజనేతరుడు, తన భూమిని మరొక గిరిజనేతరునికి అమ్మడానికి లేదా బదలాయించడానికి వీలులేదు. అనుమతించబడిన భూ బదలాయింపులు ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో కేవలం మూడు రకాల భూ బదలాయింపులు మాత్రమే చెల్లుబాటు అవుతాయి: ఒక గిరిజనుడి నుండి మరొక గిరిజనుడికి భూమి బదలాయింపు. ఒక గిరిజనేతరుడి నుండి గిరిజనుడికి లేదా గిరిజనులు సభ్యులుగా ఉన్న సహకార సంఘానికి భూమిని అమ్మడం/బదలాయించడం. గిరిజనేతరులు తమ భూమిని కేవలం తమ వంశపారంపర్య వారసులకు మాత్రమే బదలాయించుకోవచ్చు. గిరిజనులకే అనుకూలమైన చట్టపరమైన ఊహ ఏజెన్సీ ప్రాంతంలోని భూమికి సంబంధించి ఏదైనా వివాదం వస్తే, కోర్టు లేదా అధికారులు ఆ భూమి గిరిజనులదే అని ప్రాథమికంగా భావిస్తారు. ఆ భూమి తనదేనని మరియు అది అక్రమంగా సంపాదించింది కాదని నిరూపించుకోవాల్సిన పూర్తి బాధ్యత గిరిజనేతరుడిపైనే ఉంటుంది. గ్రామసభ మరియు పంచాయతీల హక్కులు ఈ చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాల్లో భూమిపై పూర్తి పర్యవేక్షణ మరియు హక్కులు గ్రామసభ, పంచాయతీ మరియు గిరిజన సలహా మండలికి ఉంటాయి. గిరిజన ప్రాంతంలో ఒక సెంటు భూమిని సేకరించాలన్నా లేదా ప్రాజెక్టుల కోసం కేటాయించాలన్నా గ్రామసభ ఆమోదం మరియు పంచాయతీ తీర్మానం తప్పనిసరి.

సమతా జడ్జిమెంట్ (1997) అన్వయం.?1/70 చట్టానికి బలాన్ని చేకూరుస్తూ 1997లో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక 'సమతా జడ్జిమెంట్' ప్రకారం... కేవలం ప్రైవేట్ వ్యక్తులే కాకుండా, ప్రభుత్వం కూడా గిరిజన ప్రాంతాల్లోని భూములను, అడవులను లేదా గనులను గిరిజనేతరులకు/కార్పొరేట్ సంస్థలకు లీజుకు ఇవ్వడానికి వీల్లేదు. అక్కడ మైనింగ్ లేదా పరిశ్రమలు చేపట్టాలంటే కేవలం ప్రభుత్వ రంగ సంస్థలు లేదా గిరిజన సహకార సంఘాలు మాత్రమే చేయాలి. చట్ట ఉల్లంఘనకు శిక్షలు. డాక్యుమెంట్లు లేకుండా గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు ఇళ్లు లేదా వ్యాపార సముదాయాలు నిర్మిస్తే అది 1/70 చట్ట ఉల్లంఘన కిందకే వస్తుంది. అటువంటి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తిరిగి అసలైన గిరిజన యజమానులకు లేదా వారి వారసులకు అప్పగిస్తుంది. ఒకవేళ వారసులు లేకపోతే ఆ భూమిని ప్రభుత్వమే గిరిజనులకు పంచుతుంది. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి జరిమానా మరియు శిక్షలు కూడా ఉంటాయి. గమనిక: ఐదో షెడ్యూల్డ్ ప్రాంతాల పరిధిలోకి వచ్చే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీల మనుగడకు, సంస్కృతికి మరియు వారి జీవనోపాధికి ఈ చట్టం ఒక రక్షణ కవచం లాంటిది. మన హక్కులను. చట్టాలను కాపాడుకునేందుకు చేయు మహాసభను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పెందుర్తి ఏరియా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు లకే చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి ధసరి భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ అడప తిరుపతి వెంకటేశ్వర్లు, కోశాధికారి శెట్టి జైదాస్ కోరారు.

## కోటవురట్ల మండలంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసుల మెరుపు దాడి

**ఏడుగురు అరెస్ట్, రూ.10,150 నగదు స్వాధీనం**



**కోటవురట్ల , జూన్ 24 ( మనం న్యూస్ ):** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావుల ఆదేశాల మేరకు, నక్కపల్లి సి.ఐ రామకృష్ణ పర్యవేక్షణలో కోటవురట్ల పోలీసులు మండలంలో పేకాట రాయుళ్లపై ఉక్కుపాదం మోపారు. కోటవురట్ల ఎస్సై విజయ్ కుమార్ మరియు వారి సిబ్బంది మంగళవారం అర్ధరాత్రి మండల పరిధిలోని ఆర్.సి.పురం గ్రామ శివార్లలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై ఆకస్మిక మెరుపు దాడి నిర్వహించారు.?అరెస్ట్ అయిన వారు: పేకాట ఆడుతున్న ఏడుగురు (7) వ్యక్తులను పోలీసులు రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు: నిందితుల వద్ద నుండి రూ.10,150/- నగదుతో పాటు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు.?నిందితులపై కోటవురట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా జూదం, పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి పనుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## తెనుగుపూడి జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు హోం వర్క్ డైరీల పంపిణీ

**దేవరాపల్లి , జూన్ 24 ( మనం న్యూస్ ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెనుగుపూడిలో విద్యార్థులందరికీ హోం వర్క్ డైరీలను పంపిణీ చేశారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధి మేకా సతీష్ సహకారంతో 12,000/- రూపాయల విలువ గల వర్క్ డైరీలను సమకూర్చారు. ప్రధానోపాధ్యాయులు డివిఎస్ఎస్వి ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పర్వీన్ శ్రీమతి ఇల్లం కాసులమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.వర్క్ డైరీలలో టైం టేబుల్, నెలవారీ ప్రణాళిక, హోం వర్క్ వివరాలను రాసుకునేలా రూపొందించారు. తల్లిదండ్రుల సంతకాలకు ప్రత్యేక కాలమ్ కూడా ఉంది. ఈ కార్యక్రమం వలన విద్యార్థుల్లో జవాబు దారీతనం పెరిగి విద్యాభివృద్ధికి తోడ్పడుతుం దని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చేసిన ఈ సహకారం మరువలే నిదని పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దాడ వెంకట రమణ, మహేశ్వర రావు, శ్రీనాథ్, పద్మావతి, కౌసల్య, సోములమ్మ, సుగుణ కుమారి, సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్' ప్రక్రియపై నిర్లక్ష్యం వద్దు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి , జూన్ 24 ( మనం న్యూస్ ) :** ఓటర్ల జాబితా పరిశీలన, సవరణలకు సంబంధించిన 'సర్' ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు, నియోజకవర్గాల పరిధిలో పార్టీ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి కార్యకర్తలు ఈ ప్రక్రియపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

బుధవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి, అనంతరం పార్టీ నాయకు లు, కార్యకర్తలతో పలు కీలక అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉ ండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పార్టీ రాజకీయ విజయాలు కూడా ఈ ప్రక్రియ సమర్థవంత మైన అమలుపైనే ఆధారపడి ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం




**చోడవరం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చోడవరం సీఐ పి. అప్పలరాజు ,SHO చోడవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ బి. జోగారావు SI చోడవరం మరియు చోడవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్యపరమైన, సామాజిక మరియు ఆర్థిక నష్టాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, విద్యాభ్యాసం, కుటుంబ జీవితం మరియు వ్యక్తిత్వ వికాసంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. గంజాయి, మత్తు మాత్రలు మరియు ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు నేరాలకు పాల్పడే అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. అలాగే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయం మరియు వినియోగంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని, అటువంటి కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, విద్య మరియు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పిస్తామని సంకల్పం చేయించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని మాదక ద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, సమాజాన్ని మత్తు పదార్థాల రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ప్రైవేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు



**పద్మనాభం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** పద్మనాభం మండలం రేవిడి వెంకటాపురం పంచాయతీలకు సంబంధించిన ఎంపీటీసీ శీర సురప్పుడు పలువురుకు ఆదర్శంగా నిలిచారు. స్థానిక అన్నం పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలు చేర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో విద్యను అభ్యసించిన వారు ఎంతో మహోన్నత స్థాయిలకు చేరుకున్నారని ప్రభుత్వ స్కూలును బలోపేతం అవటమే కాకుండా మరియు మన పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవడంలో ప్రభుత్వ స్కూలు ఎంతగానో ఉపయోగపడతాయని నా కుమారుడు హితేంద్ర కుమార్ యాదవ్ ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి కారణం అదేనని, అర్హత కలిగి శిక్షణ తీసుకుని అర్హత సాధించి ఉ పాధ్యాయుల వద్ద పిల్లలకు మంచి విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తు కు మంచి పునాదులు వేసిన వారు అవుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే కమలాదేవి, సహోపాధ్యాయులు డి కాంచన, పాఠశాల చైర్మన్ మరియు సభ్యులు మాట్లాడుతూ ఎంపీటీసీ నిర్ణయం పలువురికి ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి ప్రధాన కార్యదర్శి ఆవాల గంగరాజు, జడ్.పి.హెచ్.ఎస్ ప్రిన్సిపల్ శంకర్రావు, మాజీ సర్పంచ్ కర్రి రమణ, సి ఆర్ పి జట్లయ్య, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# జి.మాడుగుల సచివాలయం లో ఆధార్ కేంద్రం ఏర్పాటు

**జీ మాడుగుల , జూన్ 24 ( మనం న్యూస్ ) :** జి మాడుగుల సచివాలయ కేంద్రంలో ఆధార్ వినియోగదారుల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సచివాలయ సెక్రెటరీ డి విజయరాజు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డ్ వినియోగదారులకు ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు, ఆధార్ కు ఫోన్ నెంబరు లింకు చేయడం తదితర సమస్యల పరిష్కారం కోసం జి మాడుగుల మండల పరిధిలో మూడు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జి.మాడుగుల సచివాలయం పరిధిలో ఒక ఆధార్ వినియోగదారుల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ,ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఉంటే సచివాలయ కేంద్రానికి వచ్చి తమ యొక్క ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకోవాలని తెలిపారు.



## 87వ వార్డ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కొత్త బోర్ ఏర్పాటు



**గాజువాక , జూన్ 24 ( మనం న్యూస్ ) :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి సిద్ధార్ధ నగర్ కి ఆనుకొని ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కొత్త బోర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేయించి కొత్త బోర్ వెయ్యడం జరిగింది. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను వినియోగించు వరుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు, జాన్ రమేష్, వాటర్ లైన్ సిబ్బంది పాల్గోన్నారు.

## విశాఖ లో కనీ విని ఎరుగని రీతిలో స్వామి అయ్యప్ప అష్టాదశ మహా పడి పూజ

### తొలి గోడ పత్రిక ఆవిష్కరించిన ఎం ఎల్ ఏ వంశీ



**విశాఖ , జూన్ 24 ( మనం న్యూస్ ) :** నవంబర్ నెలలో ఆంధ్ర ప్రదేశ్ లో కనీ విని ఎరుగని రీతిలో స్వామీ అయ్యప్ప మహా పడి పూజ ను, శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవ ట్రస్ట్, అఖిల భారత చిన్ముద్ర సేవ ట్రస్ట్, వీరుమామ బ్రాండ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుటకు సన్నాహం చేస్తున్నారని, ఇది ప్రతి అయ్యప్ప భక్తుని పూజ అనే నినాదం తో మూడు రోజుల పాటు అత్యంత వైభవం గా జరుపడానికి తన వొంతు సహాయం చేస్తానని ఎం ఎల్ ఏ వంశీ అన్నారు. ఆ అయ్యప్ప ఆశీసులు మెండుగా ఉండి, పూజ దిగ్విజయం కావాలని,లోక కళ్యాణర్ధం చేస్తున్న పూజ లో ప్రతీ ఒక్కరు బాగ స్వామ్యం కావాలని డాక్టర్ పైలా అది మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమం లో కే కె నిర్మన్ కిరణ్ కుమార్, వీరుమామ, సతీశ్ పాల్గొన్నారు.

# ఎచ్చెర్ల నియోజకవర్గం కు గురుకుల పాఠశాల మంజూరుపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కి ఎమ్మెల్యే ఈశ్వరరావు కృతజ్ఞతలు

### ఎచ్చెర్ల ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి , జూన్ 24 ( మనం న్యూస్ ) :** ఎచ్చెర్ల నియోజకవర్గానికి మహాత్మా జ్యోతీరావు ఫూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల మంజూరు కావడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ఈ పాఠశాలను మంజూరు చేసింది. పేద, వెనుకబడిన వర్గాల బాలికలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో గురుకుల పాఠశాల అవసరాన్ని మంత్రి అచ్చెన్నాయుడు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో గురుకుల విద్యాసంస్థ అవసరాన్ని సమగ్రంగా వివరించి ప్రభుత్వం నుంచి అనుమతులు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ పాఠశాల మంజూరు బాలికల విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎచ్చెర్లను విద్యా కేంద్రంగా మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఈశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన నవనీత్ బాడ్మింటన్ అకాడమీ విద్యార్థులు




**భీమునిపట్నం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** భీమిలి ఇండోర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్న నవనీత్ బాడ్మింటన్ అకాడమీకి చెందిన క్రీడాకారులు జిల్లా బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో పలు విభాగాల్లో ప్రతిభను చాటి విజేతలుగా నిలిచారు. 19 ఏళ్ళ లోపు బాలుర విభాగంలో సాదిల్, విజయకుమార్ రన్నర్స్ గా, పదిహేనేళ్ల లోపు విభాగంలో వెంకట్ నితిన్, దీక్షిత్ విన్నర్లుగా నిలిచారు. పదకొండేళ్ల లోపు బాలికల విభాగంలో ధార్మిక ప్రజ్ఞ శ్రీ, గాయత్రి రన్నర్లుగా నిలిచారు. వీరితో పాటు జ్ఞాన వర్షిణి, ప్రకృత్ వర్మ, జైదీప్ కృష్ణ, నిహాంత్ యాదవ్, ప్రార్ధనశ్రేష్ఠ,దేవాన్షి, ఆదిత్య, జగదీశ్ లు సింగిల్స్ విభాగాల్లో చక్కని ఆట తీరు కనబరచి సెమీ ఫైనల్స్ వరకూ చేరుకున్నారని నవనీత్ బాడ్మింటన్ అకాడమీ కోచ్ తెలియజేశారు. పోటీలలో పాల్గొన్న మరియు గెలిచిన వారందరినీ భీమిలి ఇండోర్ స్టేడియం అసోసియేషన్ సభ్యులు అభినందించారు.





# జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**నిమ్మాడ/ శ్రీకాకుళం , జూన్ 24 ( మనం న్యూస్ ) :** జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, త్వరలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ముద్రించిన జిల్లా మహాసభ గోడపత్రికను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సామాజిక బాధ్యతతో తమ వంతు సహకారం అందిస్తున్న మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పాత్రికేయుల సంక్షేమం కోసం ఎన్నో ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరంకు అన్ని విధాలా అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు.

జూలై రెండవ వారంలో శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించనున్న జిల్లా మహాసభను విజయవంతం చేసేందుకు తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం కార్యదర్శి శాసపు జోగి నాయుడు, జిల్లా అధ్యక్షుడు జి. సన్ముఖరావు, మీడియా ప్రతినిధులు యామల ఈశ్వరరావు, తైక్వాండో శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్, టెక్కలి ఆర్డీవో ఎం. కృష్ణ మూర్తి, సామాజికవేత్త కంట వేణు తదితరులు పాల్గొన్నారు.


WANTED REPORTERS

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..

కావలసిన జిల్లాలు
విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.
ఆసక్తి కలవారు సంప్రదించగలరు
విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్
e-mail id : journalist.tilak03@gmail.com
సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365


# బాక్సైట్ పై రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలి

## చింతపల్లి ఏరియాలో రహస్యంగా శాంపిల్ సేకరించిన వారిని చట్టం ముందు నిలబెట్టాలి : మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు డిమాండ్



**అనంతగిరి , జూన్ 24 ( మనం న్యూస్ ) :** గిరిజనుల సంపద అయినటువంటి బాక్సైట్ను కాజేసేందుకు జరుగుతున్న కుట్ర పై రాజకీయ పార్టీలు ఆ పార్టీల ప్రతినిధులు తమ వైఖరిని బహిర్గతం చేయాలని మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు డిమాండ్ చేశారు. ఆయన అనంతగిరిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చింతపల్లి ఏరియాలో బాక్సైడ్ నమూనాలను రహస్యంగా సేకరించిన వైనంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా శాంపిళ్ల ను సేకరించే వ్యక్తులు ఎవరనేది గుర్తించి వారిని చట్టం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో గిరిజనులు కట్టెలకు వెళ్తేనే కేసులు నమోదు చేస్తే అధికారం ఉన్న అధికారులు ఇటువంటి అనుమతులు లేకుండా రహస్యంగా నమూనాలను సేకరించడం ప్రభుత్వ తీర్పు అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తమ వైఖరిని బహిర్గతం చేసి ఒకేసారి పోరాటానికి సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం బాక్సైట్ మాత్రమే కాకుండా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రతి ఖనిజ సంపదను వెలికి తీయకుండా ఉండడమే గిరిజనులకు శ్రేయస్కరమని ఆయన అన్నారు. గతంలో తాను మంత్రిగా పనిచేసే సమయంలో బాక్సైట్ తవ్వకాలను ప్రభుత్వంలో ఉన్నప్పటికీ వ్యతిరేకించి టీఏసి సమావేశంలో బాక్సైట్కు వ్యతిరేకంగా తీర్మానం చేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న గిరిజనులకు హాని కలిగించేటటువంటి చర్యలకు ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఎదుర్కోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతం లో ప్రాజెక్టుల పేరిట భినామీ వ్యవస్థలను ఎట్టి పరిస్థితి లో ప్రోత్సహించకూడదన్నారు

# గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధికి అధికారులు సమష్టిగా కృషి చేయాలి : ఎంపీడీఓ శ్రీనివాసరావు



**గోలుగొండ , జూన్ 24 ( మనం న్యూస్ ) :** గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధికి అధికారులు సమష్టిగా పనిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గజ్జలపు మణి కుమారి అధ్యక్షతన, ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరం 16వ ఆర్థిక సంఘం (బీపీడీపీ) ఫైనాన్స్ ప్లాన్పై జేపీటీసీలు, డ్వాక్రా సంఘాల సీఏలు, ఎంపీటీసీలు, మండల పరిషత్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ, 2026-27 సంవత్సరానికి గ్రామ పంచాయతీలు, మండలాల అభివృద్ధికి అధికారులు సమష్టిగా పనిచేసి జీపీడీపీ ప్లాన్ తయారు చేయాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి పంచాయతీ అభివృద్ధి వనరులపై తీర్మానం ఆమోదించి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, డ్వాక్రా సంఘాల సీఏలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.